# స్వేచ్ఛాయుత ఎన్నికలకు సహకరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్

- రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులకు సూచనలు
- అభ్యర్థులు క్రిమినల్ కేసుల వివరాలు ఇవ్వాలి
- చెంచు పెంటల్లోనూ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, నవంబర్ 5 : జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల నాయకుల సహకరించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ కోరారు. సమీకృత కలెక్టరేట్‌లో వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల నిర్వహణ, నిబంధనలు, ఖర్చుల రిజిస్టర్‌ల నిర్వహణపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 3న నోటిఫికేషన్ ప్రకటనతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమై, 10న ముగుస్తుందని తెలిపారు. అభ్యర్థులు తమ నామినేషన్లను నవంబర్10వ తేదీ సాయంత్రం 3 గంటల్లోగా వేయాలని సూచించారు. 13న నామినేషన్ల పరిశీలన, 15న ఉపసంహరణ ఉంటుందని వివరించారు. నాగర్‌కర్నూల్ ఆర్డీవో ఆఫీస్‌లో నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గం, అచ్చంపేట ఆర్డీవో ఆఫీస్‌లో అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గం, కొల్లాపూర్ ఆర్డీవో ఆఫీసులో కొల్లాపూర్ నియోజకవర్గానికి సంబంధించిన నామినేషన్లు స్వీకరణ కొనసాగుతుందని తెలిపారు. నామినేషన్ దాఖలుకు ముందు అభ్యర్థులు తమ నామినేషన్లను హెల్ప్‌డెస్క్‌లో పరిశీలించుకోవాలని సూచించారు. ఒక అభ్యర్థి గరిష్ఠంగా నాలుగు సెట్లు దాఖలు చేయవచ్చని తెలిపారు. క్రిమినల్ కేసుల వివరాలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో 3 సార్లు పబ్లిష్ చేయాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన గెజిట్ ప్రకారం ఆరు జాతీయ పార్టీలు ఆయా పార్టీలకు సింబల్ కేటాయించారన్నారు. నూతన ఓటర్లుగా ఫారం 6 ద్వారా నమోదు చేసుకున్న కొన్ని దరఖాస్తుల్లో అభ్యంతరాలు ఉన్నట్లు సంబంధిత ఆర్వోలు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే ఓటర్ల జాబితాలో అర్హులుగా ప్రకటిస్తారన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో ఒకే వ్యక్తి అనేకమంది పేర్లను ఓట్లు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. వచ్చిన ఫిర్యాదుపై కేసుబుక్ చేశాన్నారు. జిల్లాలోని చెంచుపెంటల్లో ప్రజలందరూ ఓటు వేసేందుకు అవసరమైన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సార్లాపూర్, మేడి మల్కాల, అప్పాపూర్, వటవర్లపల్లి, మన్ననూరు తదితర పెంటల పరిధిలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేలా వసతులను పరిశీలించి, చర్యలు తీసుకుంటామన్నారు. ప్రచారానికి వినియోగించే వాహనాలను తప్పనిసరిగా అనుమతి ఉండాలన్నారు. ఎన్నికల నిబంధనలను అన్ని రాజకీయ పార్టీలు విధిగా పాటించాలని సూచించారు. నామినేషన్ కేంద్రం నుంచి 100 మీటర్ల దూరం వరకు బారికేడ్లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు. జిల్లాలో ఎన్నికల పరిశీలకులు ఎన్నికల ప్రక్రియను పర్యవేస్తున్నారని తెలిపారు. సమావేశంలో డీటీ రఘు, బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీఎస్పీ, సీపీఐ, సీపీఎం , వైఎస్సార్టీపీ, టీడీపీ పార్టీల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

## బీఆర్‌ఎస్‌లోకి చేరిన కాంగ్రెస్ నాయకులు


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే మర్రి

తిమ్మాజిపేట, నవంబర్ 5 : మండలంలో బీఆర్‌ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. ఆదివారం మండలంలోని గొరిట గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు సర్పంచ్ మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలసి బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిని కలసి ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గులాబీకండువా వేసి ఎమ్మెల్యే వారికి స్వాగతం పలికారు.

## ఇంటర్ పరీక్ష ఫీజుకు 14వరకు గడువు పొడిగింపు

నాగర్‌కర్నూల్, నవంబర్ 5 : ఈనెలా 14వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు చెల్లించేందుకు గడువు ఉన్నట్లు ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి వెంకటరమణ ప్రకటనలో తెలిపారు. 2024 వార్షిక పరీక్షల్లో హాజరయ్యే విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించడానికి ఎలాంటి ఫైన్ లేకుండా ఈనెలా 14వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. విద్యార్థులు చివరితేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే సంబంధిత కళాశాలలో చెల్లించాలన్నారు.

## నంది అవార్డు అందుకున్న ఏఎన్ఎం

తాడూరు, నవంబర్ 5 : మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్‌ఎమ్ లక్ష్మికుమారికి నంది అవార్డు ఇచ్చారని ఆమె ఆదివారం తెలిపారు. వైద్యరంగంలో ఎన్నో సేవలందించినందుకుగాను తన పనితీరును గుర్తించి హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో నంది అవార్డు అందజేశామని ఆమె తెలిపారు. అక్కినేని శత జయంతి ఉత్సవాల్లో భాగంగా వల్లూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డు అందజేశామన్నారు.ఈ సందర్భంగా ఆమెను పలువురును అభినందించారు.

# కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేయాలి

- ఎమ్మెల్యే మర్రి తనయుడు శశిధర్‌రెడ్డి

తాడూరు, నవంబర్ 5 : కలిసికట్టుగా పని చేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి జనార్దన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మర్రి తనయుడు మర్రి శశిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చర్లతిరుమలాపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు బీఆర్‌ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవంలో మర్రి శశిధర్‌రెడ్డితో నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి జనార్దన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చి ఎమ్మెల్యేగా మర్రిని గెలిపిస్తే ఇంకా నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. కలిసికట్టుగా పని చేసి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నరేందర్, మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య, కృష్ణయ్య, జగన్నాథ్‌తో పాటు గ్రామ యువకులు పాల్గొన్నారు.

**ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు**

బిజినేపల్లి, నవంబర్ 5 : బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదలకోసం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతిఒక్కరికీ పొందుతున్నారని ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని పాలెం తదితరుల గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 60 ఏండ్లలో చేయని అభివృద్ధిని, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి కేవలం పదేండ్లలో మాత్రమే చేసి చూపించడం జరిగిందన్నారు. కాబట్టి మూడోసారి ఎమ్మెల్యేగా మర్రిజనార్దన్‌రెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో శ్రీను, చంద్రారెడ్డి, యాదవ రెడ్డి, సత్తన్న, రామకృష్ణ, సుదర్శన్, రాజేశ్ ఉన్నారు.


కార్యకర్తలతో ఎమ్మెల్యే మర్రి తనయుడు శశిధర్‌రెడ్డి


బిజినేపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# చెక్‌పోస్టుల్లో తనిఖీలు పక్కాగా చేపట్టాలి

- కేంద్ర వ్యయ పరిశీలకుడు బేరారామ్ చౌదరి
- విస్తృత తనిఖీలు, రిజిస్టర్ల పరిశీలన


చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న బేరారామ్ చౌదరి

నాగర్‌కర్నూల్, నవంబర్ 5 : శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో వాహనాల తనిఖీలు పక్కాగా చేపట్టాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు బేరారామ్ చౌదరి అధికారులకు సూచించారు. ఆదివారం అచ్చంపేట నియోజకవర్గంలోని అంతర్ జిల్లా అంతర్రాష్ట్ర మన్ననూరు, డిండి గ్రామాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు నగదు, బంగారం, ఇతరత్రా కానుకల పంపిణీ చేసే అవకాశం ఉన్నందున ప్రతి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. తనిఖీల ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఫ్లయింగ్‌స్క్వాడ్, స్టాటిస్టికల్ అకౌంటింగ్, వీడియో సర్వేలెన్స్, వ్యయ పరిశీలకుల బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు లేకుండా భారీఎత్తున నగదు, బంగారం వంటివి తరలిస్తే వెంటనే సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించాలన్నారు. సీజ్ చేసిన వస్తువులకు వివరాల రశీదులను అందజేయాలన్నారు. ఆయన వెంట ప్రత్యేక అధికారి మన్సూర్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ‘ 1 ’ లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి. Cont. 7799955358, 7799955357

NT-MBNR

**WANTED**

★Wanted experienced teacher to teach Science subject for classes VI and VII. English medium background is must. Universal Central School, Mettugadda, Mahabubnagar. 9010133022.

NT-MBNR

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

NT-320535

★ *హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.

NT-320244-All

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**ప్లాటు అమ్మబడును**

భగీరథ కాలనీ రోడ్ నెంబర్ 7/B, తూర్పు ఫేసింగ్ కల్గిన 200 గజముల ప్లాటు అమ్మకమునకు కలదు. కాంపౌండ్ వాల్ కట్టి, గేటు పెట్టబడి ఉంది.
* క్లియర్ టైటిల్ * స్పాట్ రిజిస్ట్రేషన్
సంప్రదించాల్సిన ఫోన్ నెం.
6301465612
No brokers please, genuine parties may contact.

**PLOT FOR SALE**

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.

NT-310400

To Book your Classified 4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794